रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది



| | | | | |
|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | ६ मार्च, १९९५ / १५ फालगुन, १९१६शक | खंड १० |
| No. 1 | New Delhi | Monday | 6th March, 1995 / 15th Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 6 మార్చి, 1995 / 15 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |



## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :–

(1) The Trade Union Act, 1926 (Act 16 of 1926); (2) The workmen's compensation Act, 1923 (Act 8 of 1923); (3) The weekly Holidays Act, 1942 (Act 18 of 1942); (4) The Indecent Representation of women (Prohibition) Act, 1986 (Act 60 of 1986); (5) The Medical Termination of Pregnency Act, 1971 (Act 34 of 1971); (6) The Dowry Prohibition Act, 1961 (Act 28 of 1961) and (7) The Muslim Women (Protection of Rights on Divorce) Act, 1986 (Act 25 of 1986) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

### *న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక*

ఈ క్రింది చట్టములు: అనగా:--

(1) ది ట్రేడ్ యూనియన్ యాక్టు, 1926 (1926లోని 16వ చట్టము); (2) ది వర్క్‌మెన్ కాంపెన్సేషన్ యాక్టు, 1923 (1923లోని 8వ చట్టము); (3) ది వీక్లీ హాలిడేస్ యాక్టు, 1942 (1942లోని 18వ చట్టము); (4) ది ఇండీసెంట్ రిప్రెజెంటేషన్ ఆఫ్ ఉమెన్ (ప్రొహిబిషన్) యాక్టు, 1986 (1986లోని 60వ చట్టము); (5) ది మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు, 1971 (1971లోని 34వ చట్టము); (6) ది డౌరీ ప్రొహిబిషన్ యాక్టు, 1961 (1961లోని 28వ చట్టము) మరియు (7) ది ముస్లిం ఉమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ డైవర్స్) యాక్టు, 1986 (1986లోని 25వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కార్మిక సంఘాల చట్టము, 1926

## (1926 లోని 16వ చట్టము)

(25 మార్చి, 1926)

కార్మిక సంఘాల రిజిస్ట్రీకరణ కొరకు నిబంధనలు చేయుటకును, కొన్ని సందర్భాలలో రిజిస్టర్డైన కార్మిక సంఘాలకు సంబంధించిన శాసనమును నిర్వచించుటకును అయిన చట్టము.

కార్మిక సంఘాల రిజిస్ట్రీకరణ కొరకు నిబంధనలు చేయుట, మరియు కొన్ని సందర్భాలలో రిజిస్టర్డైన కార్మిక సంఘాలకు సంబంధించిన శాసనమును నిర్వచించుట ఉపయుక్తమైనందున–

ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:–

## అధ్యాయము – 1

## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును కార్మిక సంఘాల చట్టము, 1926 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో "సముచిత ప్రభుత్వము" అనగా ఏ కార్మిక సంఘాల ఉద్దేశాలు ఒక రాజ్యానికి మాత్రమే పరిమితమైయుండవో ఆ కార్మిక సంఘాల విషయంలో కేంద్ర ప్రభుత్వము అనియు, ఇతర కార్మిక సంఘాల విషయంలోరాజ్య ప్రభుత్వము అనియు అర్థము, మరియు విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,– నిర్వచనములు.

(ఎ) "కార్యపాలిక" అనగా కార్మిక సంఘము యొక్క వ్యవహారాల నిర్వహణ అప్పగించబడినట్టి, ఏ పేరుతో పిలువబడునదైనను, నికాయము అని అర్థము;

(బి) "కార్యనిర్వాహకుడు" అను పదపరిధిలో కార్మిక సంఘం విషయంలో, దాని కార్యపాలికలోని సభ్యుడు ఎవరైనను చేరియుండును, కాని ఈ పదపరిధిలో ఆడిటరు చేరియుండడు.

(సి) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన వినియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(డి) "రిజిస్టర్డైన కార్యాలయము" అనగా ఈ చట్టము క్రింద కార్మిక సంఘం యొక్క ప్రధాన కార్యాలయముగ రిజిస్టర్డైనట్టి కార్మిక సంఘము యొక్క కార్యాలయమని అర్థము;

(ఇ) "రిజిస్టరైన కార్మిక సంఘం" అనగా ఈ చట్టము క్రింద రిజిస్టరైన కార్మిక సంఘం అని అర్థము;

(ఎఫ్) "రిజిస్ట్రారు" అనగా--

(i) 3వ పరిచ్ఛేదం క్రింద సముచిత ప్రభుత్వము నియమించిన కార్మిక సంఘాల రిజిస్ట్రారు అని అర్థము; మరియు ఈ పదపరిధిలో కార్మిక సంఘాల యొక్క అదనపు లేక ఉప రిజిస్ట్రారు ఎవరైనను చేరియుండును, మరియు

(ii) ఏదేని కార్మిక సంఘము విషయంలో, సందర్భానుసారముగ ఆ కార్మిక సంఘం యొక్క ప్రధాన లేక రిజిస్టరైన కార్యాలయము ఉన్నట్టి రాజ్యం కొరకు నియమింపబడిన రిజిస్ట్రారు అని అర్థము;

(జి) "కార్మిక వివాదము" అనగా ఎవరేని వ్యక్తి యొక్క ఉద్యోగమునకు లేక నిరుద్యోగమునకు లేక ఉద్యోగ నిబంధనలకు లేక శ్రామిక షరతులకు సంబంధించి, నియామకులకు - కార్మికులకు మధ్య గాని కార్మికులకు - కార్మికులకు మధ్యగాని, నియామకులకు - నియామకులకు మధ్యగాని ఏర్పడు ఏదేని వివాదము అని అర్థము మరియు "కార్మికులు" అనగా కార్మిక వివాదము ఏ నియామకునితో ఏర్పడినదో ఆ నియామకుని క్రింద నియమితులైనను, కాకున్నను, ఆ వ్యాపారము లేక పరిశ్రమలో నియమితులైన వ్యక్తులందరు అని అర్థము; మరియు

(హెచ్) "కార్మిక సంఘము" అనగా కార్మికులకు - నియామకులకు మధ్యగాని, కార్మికులకు - కార్మికులకు మధ్యగాని, నియామకులకు - నియామకులకు మధ్యగాని ఉన్న సంబంధాలను క్రమబద్ధము చేయు నిమిత్తం లేదా ఏదేని వ్యాపార లేక వర్తక నిర్వహణపై నిర్బంధనాత్మక షరతులను విధించుటకు ప్రధానంగా ఉద్దేశించినవై, తాత్కాలికంగాగాని, శాశ్వతంగాగాని ఏర్పాటైన ఏదేని సంయోజనము అని అర్థము; మరియు ఈ పదపరిధిలో రెండు లేక అంతకెక్కువ కార్మిక సంఘాల సమాఖ్య చేరియుండును.

అయితే ఈ చట్టము--

(i) భాగస్థులు తమ సొంత వర్తకమునకు సంబంధించి చేసికొనినట్టి ఏదేని కరారుకు;

(ii) నియామకుడు మరియు అతడు నియమించిన వారి మధ్య అట్టి ఉద్యోగమునకు సంబంధించి చేసికొనినట్టి ఏదేని కరారుకు; లేక

(iii) వ్యాపార ఖ్యాతిని విక్రయించుటకు లేక వృత్తి, వర్తకము లేక చేతపనిలో శిక్షణకొరకై ప్రతిఫలమును గూర్చి చేసికొనినట్టి ఏదేని కరారుకు

భంగము కలిగించదు.

## అధ్యాయము - 2

## కార్మిక సంఘాల రిజిస్ట్రీకరణ

రిజిస్ట్రార్ల నియామకము.

3. (1) సముచిత ప్రభుత్వము, ప్రతి రాజ్యమునకు కార్మిక సంఘాల రిజిస్ట్రారుగా ఒక వ్యక్తిని నియమించవలెను.

(2) ఈ చట్టము క్రింద నిర్దిష్టపరచునట్టి, రిజిస్ట్రారు యొక్క అధికారములను, కృత్యములను అతని పర్యవేక్షణ మరియు ఆదేశముల క్రింద వినియోగించుటక్కై మరియు నిర్వహించుటక్కై ఉత్తరువు ద్వారా, సముచిత ప్రభుత్వము, తాము సబబని తలంచునంత మంది కార్మిక సంఘాల అదనపు మరియు ఉప-రిజిస్ట్రార్లను నియమించవచ్చును మరియు ఎవరేని అట్టి అదనపు లేక ఉప-రిజిస్ట్రారు ఏ స్థానిక హద్దులలో, అట్లు నిర్దిష్టపరచినట్టి అధికారములను, వినియోగించవలెనో మరియు కృత్యములను నిర్వహించవలెనో నిర్వచించవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదం (2) క్రింద ఏదేని ఉత్తరువులోని నిబంధనలకు లోబడి, కార్మిక సంఘము యొక్క రిజిస్టర్డైన కార్యాలయం ఉన్నట్టి ప్రాంతంలో ఎవరేని అదనపు లేక ఉప-రిజిస్ట్రారు, రిజిస్ట్రారు అధికారములను వినియోగించు చున్నయెడల మరియు కృత్యములను నిర్వర్తించుచున్నయెడల అట్టి అదనపు లేక ఉప-రిజిస్ట్రారు ఈ చట్ట ప్రయోజనముల కొరకు కార్మిక సంఘము విషయంలో రిజిస్ట్రారుగా భావింపబడవలెను.

4. (1) కార్మిక సంఘము యొక్క ఎవరేని ఏడుగురు లేక అంతకెక్కువ మంది సభ్యులు కార్మిక సంఘము యొక్క నియమావళిక్కై తమ పేర్లతో సంతకము చేసి రిజిస్ట్రీకరణకు సంబంధించిన ఈ చట్టపు నిబంధనలను అన్యథా పాటించుట ద్వారా ఈ చట్టము క్రింద కార్మిక సంఘము యొక్క రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేయవచ్చును. రిజిస్ట్రీకరణ పద్ధతి.

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింద కార్మిక సంఘము రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేసినయెడల, దరఖాస్తు చేసిన తేదీకి పిమ్మట ఎప్పుడైనను, కాని కార్మిక సంఘమును రిజిస్టరు చేయుటకు పూర్వము, దరఖాస్తుదారులలో కొందరు, కాని దరఖాస్తు చేసిన వ్యక్తుల మొత్తము సంఖ్యలో సగమునకు మించకుండ కార్మిక సంఘము యొక్క సభ్యులుగా నుండుట మానుకొనినారను లేక దరఖాస్తు నుండి తమంతతామే విరమించుకుంటున్నట్లు రిజిస్ట్రారుకు లిఖితపూర్వకముగా నోటీసు నిచ్చిన కారణ మాత్రముననే అట్టి దరఖాస్తు చెల్లనిదిగా భావింపబడరాదు.

(1) కార్మిక సంఘము యొక్క రిజిస్ట్రీకరణ కొరకైన ప్రతియొక దరఖాస్తును రిజిస్ట్రారుకు పెట్టుకొనవలెను మరియు కార్మిక సంఘపు నియమావళి ప్రతిని మరియు ఈ క్రింది వివరములు గల వివరణిని దానితో జతపరచవలెను, అవేవనగా:- రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు.

(ఎ) దరఖాస్తు చేయు సభ్యుల పేర్లు, వృత్తులు మరియు చిరునామాలు;

(బి) కార్మిక సంఘము పేరు మరియు దాని ప్రధాన కార్యాలయపు చిరునామా; మరియు

(సి) కార్మిక సంఘము యొక్క కార్యనిర్వాహకుల బిరుదులు, పేర్లు, వయస్సు, చిరునామాలు మరియు వృత్తులు.

(2) కార్మిక సంఘము యొక్క రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు చేయుటకు పూర్వము ఒక సంవత్సరం కన్న ఎక్కువ కాలముపాటు ఆ కార్మిక సంఘము నెలకొని ఉండియున్నయెడల, దరఖాస్తుతోపాటు, విహిత ప్రరూపములోను మరియు అట్టి వివరములతోను కార్మిక సంఘము యొక్క ఆస్తుల మరియు దాయిత్వముల యొక్క ఒక సాధారణ వివరణిని తయారుచేసి రిజిస్ట్రారుకు అందజేయవలెను.

కార్మిక సంఘపు నియమావళిలో ఉండవలసిన నిబంధనలు.

6. ఈ చట్టపు నిబంధనల ననుసరించి, కార్మిక సంఘము యొక్క కార్యపాలిక ఏర్పాటు చేయబడి దాని నియమావళిలో ఈ క్రింది విషయముల కొరకై నిబంధింపబడిననే తప్ప, ఈ చట్టము క్రింద కార్మిక సంఘము రిజిస్ట్రీకరణకు హక్కు కలిగియుండదు, అవేవనగా:-

(ఎ) కార్మిక సంఘము పేరు;

(బి) కార్మిక సంఘము ఏ ఉద్దేశ్యముల కొరకు స్థాపించబడినదో ఆ ఉద్దేశ్యములన్నియు;

(సి) కార్మిక సంఘము యొక్క సాధారణ నిధులు వర్తింపదగినట్టి అన్ని ప్రయోజనాలు, ఆ ప్రయోజనాలన్నిటిలో, ఏ ప్రయోజనాలకు అట్టి నిధులు ఈ చట్టము క్రింద న్యాయ సమ్మతముగా వినియోగింపబడవలెనో ఆ ప్రయోజనాలు;

(డి) కార్మిక సంఘము యొక్క సభ్యుల జాబితాను నిర్వహించుట మరియు దాని కార్యనిర్వాహకులు మరియు సభ్యులు ఆ జాబితాను తనిఖీ చేయుటకై తగిన సౌకర్యములను కలుగజేయుట.

(ఇ) ఏ పరిశ్రమతో కార్మిక సంఘము సంబంధము కలిగియున్నదో ఆ పరిశ్రమలో వాస్తవముగ పనిచేయుచున్న లేక నియమితులైన వ్యక్తులను సాధారణ సభ్యులుగ చేర్చుకొనుట మరియు కార్మిక సంఘము యొక్క కార్యపాలికగ ఏర్పడుటకై 22వ పరిచ్ఛేదము క్రింద కావలసినంతమంది సభ్యులను గౌరవార్థక లేక తాత్కాలిక సభ్యులుగ కూడ చేర్చుకొనుట;

(ఇఇ) కార్మిక సంఘము యొక్క సభ్యులు చెల్లించు చందా సభ్యుడొకింటికి నెలసరి 25 పైసల కన్న తక్కువ ఉండరాదు.

(ఎఫ్) ఎవరేని సభ్యులు నియమావళి ద్వారా హామీ ఒసగబడిన ఏదేని సదుపాయమునకు ఏ షరతుల క్రింద హక్కుదారులైయుండునో మరియు ఏ షరతుల క్రింద సభ్యులపై ఏదేని జుర్మానా లేక సమపహరణ విధించబడవలసియుండునో ఆ షరతులు;

(జి) నియమావళిని ఏ రీతిలో సవరించవలెనో, మార్చవలెనో లేక రద్దు చేయవలెనో ఆ రీతి;

(హెచ్) కార్మిక సంఘము యొక్క కార్యపాలిక సభ్యులను మరియు ఇతర కార్యనిర్వాహకులను ఏ రీతిలో నియమించవలెనో మరియు తొలగించవలెనో ఆ రీతి;

(ఐ) కార్మిక సంఘము యొక్క నిధుల సురక్షితాభిరక్ష కొరకు విహిత రీతిలో కార్మిక సంఘపు లెక్కల వార్షిక ఆడిటుకొరకు మరియు కార్మిక సంఘము యొక్క కార్యనిర్వాహకులు మరియు సభ్యులు లెక్కల పుస్తకాలను తనిఖీ చేయుటకు తగిన సౌకర్యములను కలిగించుట; మరియు

(జె) కార్మిక సంఘమును ఏ రీతిలో విఘటన చేయవలెనో ఆ రీతి;

అదనపు వివరములను తెప్పించుటకు మరియు పేర్లను మార్చవలెనని కోరుటకు అధికారము.

7. (1) ఏదేని దరఖాస్తు 5వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలను పాటించి చేయబడినదా లేక ఆ కార్మిక సంఘము 6వ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రీకరణకు హక్కు కలిగియున్నదాయని తాను తృప్తిచెందు నిమిత్తము రిజిస్ట్రారు అదనపు సమాచారమును తెప్పించుకొనవచ్చును మరియు అట్టి సమాచారము అందువరకు ఆ కార్మిక సంఘమును రిజిస్టరు చేయుటకు నిరాకరించవచ్చును.

(2) ఏ పేరుతో కార్మిక సంఘము రిజిస్టరు చేయుటకు ప్రతిపాదించబడినదో ఆ పేరుతో ఏదేని ఇతర కార్మిక సంఘము రిజిస్టరు చేయబడియుండియున్నచో లేక ఆ పేరు, ప్రజలను గాని ఆ కార్మిక సంఘాల సభ్యులను గాని మోసగించునంతగా పోలియున్నదని రిజిస్ట్రారు అభిప్రాయపడినయెడల, రిజిస్ట్రారు, రిజిస్ట్రీకరణక్కై దరఖాస్తు చేసిన వ్యక్తులను, దరఖాస్తులో తెలిపిన కార్మిక సంఘము పేరును మార్చవలెనని కోరవచ్చును మరియు అట్టి మార్పు చేయబడునంతవరకు ఆ సంఘమును రిజిస్టరు చేయుటకు నిరాకరించవలెను.

8. రిజిస్ట్రారు, రిజిస్ట్రీకరణకు సంబంధించి ఈ చట్టమునందలి అపేక్షములన్నింటిని కార్మిక సంఘము పాటించినదని తృప్తిచెందిన పిమ్మట, విహిత ప్రరూపంలో వ్రాసియుంచవలసిన రిజిస్టరులో, రిజిస్ట్రీకరణ కొరక్కై పెట్టుకొనిన దరఖాస్తుతో పాటు వివరణిలోగల కార్మిక సంఘమునకు సంబంధించిన వివరములను నమోదు చేయుట ద్వారా కార్మిక సంఘమును రిజిస్టరు చేయవలెను. రిజిస్ట్రీకరణ.

9. రిజిస్ట్రారు, 8వ పరిచ్ఛేదం క్రింద కార్మిక సంఘమును రిజిస్టరు చేసిన మీదట, విహిత ప్రరూపంలో రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును జారీచేయవలెను. అది కార్మిక సంఘము ఈ చట్టము క్రింద తగురీతిగ రిజిస్టరు చేయబడినదనుటకు నిశ్చాయకమగు సాక్ష్యమైయుండును. రిజిస్ట్రీకరణ ధ్రువపత్రము.

10. కార్మిక సంఘము యొక్క రిజిస్ట్రీ ధ్రువపత్రమును,- రిజిస్ట్రీకరణ రద్దు.

(ఎ) విహితరీతిలో సత్యాపనము చేయబడవలెనని కార్మిక సంఘము దరఖాస్తు పెట్టుకొనిన మీదట; లేక

(బి) ధ్రువపత్రము కపటముతోగాని పొరపాటుగగాని పొందబడినదని లేక కార్మిక సంఘము అస్తిత్వమునందు లేదని గాని లేక బుద్ధిపూర్వకముగను, రిజిస్ట్రారు నోటీసును ఇచ్చిన పిమ్మటను ఈ చట్టపు నిబంధనలను ఉల్లంఘించినదని గాని లేక ఏదేని అట్టి నిబంధనకు అనుగుణముగాలేనట్టి ఏదేని నియమమును అమలునందుండుటకు అనుమతించినదనిగాని లేక 6వ పరిచ్ఛేదం ద్వారా కోరినట్టి ఏదేని విషయమునక్కై నిబంధనచేయు ఏదేని నియమమును కొట్టివేసినదనిగాని రిజిస్ట్రారు తృప్తిచెందినయెడల

రిజిస్ట్రారు ఉపసంహరించవచ్చును లేక రద్దు చేయవచ్చును:

అయితే, కార్మిక సంఘము యొక్క దరఖాస్తుపై కాకుండ అన్యథా, రిజిస్ట్రారు, ధ్రువపత్రమును ఉపసంహరించుటకు లేక రద్దు చేయుటకు పూర్వము, అట్లు ధ్రువపత్రమును ఉపసంహరించుటకు లేక రద్దుచేయుటకు ప్రతిపాదించినట్టి ఆధారములను నిర్దిష్టపరచుచు రెండు మాసాలకు తక్కువకాకుండ లిఖితపూర్వకమైన పూర్వ నోటీసును కార్మిక సంఘమునకు ఈయవలెను.

11. (1) కార్మిక సంఘమును రిజిస్టరు చేయుటకు రిజిస్ట్రారు నిరాకరించినందు వలనగాని, రిజిస్ట్రీకరణ ధ్రువపత్రమును ఉపసంహరించినందు వలన గాని, రద్దు చేసినందు వలన గాని వ్యథితుడైన ఎవరేని వ్యక్తి, విహితపరచినట్టి కాలావధిలో,- అపీలు.

(ఎ) కార్మిక సంఘము యొక్క ప్రధాన కార్యాలయము ప్రెసిడెన్సీ పట్టణము హద్దులలోపల ఉన్నయెడల, ఉన్నత న్యాయస్థానమునకు; లేక

(బి) ప్రధాన కార్యాలయము ఏదేని ఇతర ప్రాంతములో ఉన్నయెడల, ఆ ప్రాంతము కొరకై ఈ విషయమున సముచిత ప్రభుత్వం నియతము చేయునట్టి ఆరంభిక అధికారిత గల ప్రధాన సివిలు న్యాయస్థానము యొక్క అదనపు లేక సహాయక న్యాయాధీశుని న్యాయస్థానమునకు క్రిందిది కానట్టి న్యాయస్థానమునకు,

అపీలు చేయవచ్చును.

(2) అపీలు న్యాయస్థానము అపీలును కొట్టివేయవచ్చును లేక సంఘమును రిజిస్టరు చేయవలెనని మరియు 9వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల క్రింద రిజిస్ట్రి ధ్రువపత్రమును జారీచేయవలెనని రిజిస్ట్రారును ఆదేశించుచు లేక ఉత్తరువును త్రోసివేయుచు లేక సందర్భానుసారముగా ఆ ధ్రువపత్రమును ఉపసంహరించుటకు లేక రద్దు చేయుటకైన ఉత్తరువు చేయవచ్చును. మరియు రిజిస్ట్రారు అట్టి ఉత్తరువును పాటించవలెను.

1908 లోని 5. (3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన అపీలు నిమిత్తము, అపీలు న్యాయస్థానము సాధ్యమైనంతమేరకు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద దావాను విచారణ చేయునప్పుడు అనుసరించు ప్రక్రియనే అనుసరించవలెను. మరియు అట్టి అధికారాలనే కలిగియుండవలెను మరియు అపీలు ఖర్చులు మొత్తము గాని లేక అందు కొంత భాగము గాని ఎవరిచే చెల్లింపబడవలెనో ఆదేశించవచ్చును మరియు అట్టి ఖర్చులు సదరు స్మృతి క్రింద దావాలో అది నిర్ణయించబడియుండినవైన ఎట్లో అట్లే వసూలు చేయబడవలెను.

(4) ఉపపరిచ్ఛేదం (1) యొక్క ఖండము (బి) క్రింద నియమించబడిన ఏదేని న్యాయస్థానము అపీలును కొట్టివేసిన సందర్భములో, వ్యథితుడైన వ్యక్తి ఉన్నత న్యాయస్థానమునకు అపీలు చేసుకొనుటకు హక్కు కలిగియుండును మరియు ఉన్నత న్యాయస్థానము అట్టి అపీలు నిమిత్తము, ఉపపరిచ్ఛేదములు (2) మరియు (3)ల క్రింద అపీలు న్యాయస్థానమునకుండు అధికారములన్నిటిని కలిగియుండవలెను మరియు ఆ ఉపపరిచ్ఛేదముల నిబంధనలు తదనుసారముగా వర్తించవలెను.

రిజిస్టర్డైన కార్యాలయము.

12. రిజిస్టర్డైన కార్మిక సంఘమునకు పంపవలసిన అన్ని సంసూచనలు మరియు నోటీసులు రిజిస్టరు చేయబడిన దాని కార్యాలయపు చిరునామాకు పంపబడవచ్చును. ప్రధాన కార్యాలయపు చిరునామాలోని ఏదేని మార్పును గూర్చిన నోటీసు, అట్టి మార్పు జరిగిన పదునాలుగు దినముల లోపల లిఖిత పూర్వకముగ రిజిస్ట్రారుకు ఈయబడవలెను మరియు మార్చబడిన చిరునామా 8వ పరిచ్ఛేదంలో నిర్దేశించబడిన రిజిస్టరులో వ్రాసియుండబడవలెను.

రిజిస్టర్డైన కార్మిక సంఘము యొక్క నిగమనము.

13. రిజిస్టర్డైన ప్రతియొక కార్మిక సంఘము, అది రిజిస్టర్డైన పేరుతో నిగమనికాయమై యుండవలెను, మరియు శాశ్వత ఉత్తరాధికారమును మరియు చర స్థిరాస్తులను రెంటిని ఆర్జించుటకును, వాటిని కలిగియుండుటకును, కాంట్రాక్టు చేసుకొనుటకును గల అధికారముతో సహా సామాన్య మొహరును కలిగియుండవలెను మరియు సదరు పేరుతో దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

కొన్ని చట్టములు రిజిస్టర్డైన కార్మిక సంఘములకు వర్తించకుండుట.

14. ఈ క్రింది చట్టములు, అనగా—

(ఎ) సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 (1860 లోని 21).

(బి) సహకార సంఘముల చట్టము, 1912 (1912 లోని 2).

(సి) కంపెనీల చట్టము, 1956 (1956 లోని 1) ఏదేని రిజిస్టర్యైన కార్మిక సంఘమునకు వర్తించదు మరియు ఏదేని అట్టి చట్టము క్రింద రిజిస్టరు చేయబడిన ఏదేని కార్మిక సంఘము యొక్క రిజిస్ట్రీ చెల్లనిదగును.

## అధ్యాయము 3

## రిజిస్టర్యైన కార్మిక సంఘముల హక్కులు మరియు బాధ్యతలు

15. రిజిస్టరు చేయబడిన కార్మిక సంఘము యొక్క సాధారణ నిధులు ఈ క్రింది ఉద్దేశములపై తప్ప, ఏవేని ఇతర ఉద్దేశ్యముపై ఖర్చు చేయబడరాదు, అవేవనగా—— సాధారణ నిధులు ఖర్చు చేయబడ నట్టి ఉద్దేశ్య ములు.

(ఎ) కార్మిక సంఘము యొక్క కార్యనిర్వాహకులకు చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు ఖర్చులు;

(బి) కార్మిక సంఘము యొక్క సాధారణ నిధుల లెక్కల ఆడిటుతోసహా, కార్మిక సంఘము నిర్వహణకై చెల్లింపవలసిన ఖర్చులు;

(సి) కార్మిక సంఘము గాని లేక దాని ఎవరేని సభ్యుడు గాని పక్షకారై యున్న ఏదేని శాసనిక చర్యలో అభియోగము లేక ప్రతివాదము కొరకై అట్టి అభియోగము లేక ప్రతివాదము కార్మిక సంఘమునకు ఏవేని హక్కులను సమకూర్చుటకును లేక దానిని పరిరక్షించుటకును ఎవరేని సభ్యునకు, అతని నియామకునికి లేక సభ్యుడు నియమించునట్టి వ్యక్తికి గల సంబంధమునుబట్టి ఏర్పడు ఏవేని హక్కులను సమకూర్చుటకు లేక పరిరక్షించుట కొరకైనపుడు చెల్లించవలసిన ఖర్చులు;

(డి) కార్మిక సంఘము తరఫున గాని ఎవరేని దాని సభ్యుని తరఫున గాని వ్యాపార వివాదములను నడుపుటకు;

(ఇ) వ్యాపార వివాదముల వలన కలుగు నష్టమునకై సభ్యులకు చెల్లించవలసిన నష్టపరిహారము;

(ఎఫ్) మరణము, వృద్ధాప్యము, అనారోగ్యము, దుర్ఘటనలు లేక అట్టి సభ్యుల నిరుద్యోగము కారణమున సభ్యులకు లేక వారి ఆశ్రితులకు చెల్లించవలసిన బత్తెములు;

(జి) సభ్యుల జీవితములపై చేయబడిన భీమా పాలసీలను లేదా సభ్యుల అనారోగ్యము, దుర్ఘటనలు లేక నిరుద్యోగమునకు భీమా పాలసీలను జారీచేయుట లేక వాటి క్రింద బాధ్యతను చేపట్టుటకు;

(హెచ్) (మృత సభ్యుల దహన సంస్కారమునకు లేక మత సంబంధమైన క్రియా కర్మలకగు వ్యయములను చెల్లించుటతోపాటు) సభ్యులకు లేక సభ్యుల ఆశ్రితులకు విద్యా, సాంఘిక లేక మతసంబంధమైన సౌకర్యముల ఏర్పాటుకు;

(ఐ) నియామకులను లేక కార్మికులను ఆ విధముగా బాధించు ప్రశ్నలను ప్రధానముగా చర్చించుటకై ప్రచురింపబడిన నియతకాలిక పత్రికను నడుపుటకు;

(జె) ఏ ఉద్దేశ్యములపై కార్మిక సంఘపు సాధారణ నిధులు ఖర్చు చేయబడవచ్చునో ఆ ఉద్దేశ్యములలో దేనినైనను పెంపొందించుటకై, సాధారణముగ కార్మికుల మేలుకుగాను ఉద్దేశింపబడిన ఏదేని కారణమునకై అభిదాయములను చెల్లించుట, అయితే, ఏదేని విత్తీయ సంవత్సరములో అట్టి అభిదాయముల విషయమున చేయబడిన వ్యయము ఆ సంవత్సరములో ఎప్పుడైనను కార్మిక సంఘము యొక్క సాధారణ నిధులకు అప్పటి వరకు ప్రాప్తించిన మొత్తము ఆదాయము మరియు ఆ సంవత్సరము ప్రారంభమున ఆ నిధులలో నిల్వ ఉన్న జమల మొత్తములో నాలుగింట ఒక వంతుకు మించరాదు; మరియు

(కె) అధిసూచనలో గల ఏవేని షరతులకు లోబడి రాజపత్రములో సముచిత ప్రభుత్వముచే అధిసూచింపబడిన ఏదేని ఇతర ఉద్దేశ్యము.

రాజకీయ ప్రయోజనాల కొరకై ప్రత్యేక నిధి ఏర్పాటు.

16. (1) ఒక రిజిస్టరైన కార్మిక సంఘము ఒక ప్రత్యేక నిధిని ఆ నిధి కొరకు ప్రత్యేకంగా వసూలుచేసిన లేక ఇచ్చిన అభిదాయములతో ఏర్పాటు చేయ వచ్చును. ఉపపరిచ్ఛేదం (2)లో నిర్దిష్టపరచిన ఏవేని ఉద్దేశ్యములను పెంపొం దించుటకై, దాని సభ్యుల పౌర మరియు రాజకీయ హితముల పోన్నతి కొరకై ఆ నిధి నుండి చెల్లింపులు చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఉద్దేశ్యములు ఏవనగా:-

(ఎ) సంవిధానము క్రింద ఏర్పాటు చేయబడిన ఏదేని శాసన నిర్మాణ మండలి యొక్క లేక ఏదేని స్థానిక ప్రాధికారి సంస్థ యొక్క సభ్యుడుగ తన అభ్యర్థిత్వమునకు లేక ఎన్నికకు సంబంధించి ఎన్నికకు పూర్వము గాని ఎన్నిక జరుగునప్పుడు గాని ఆ పిమ్మట గాని, ఎన్నిక కొరకైన ఆ అభ్యర్థిచే లేక భావి అభ్యర్థిచే ప్రత్యక్షముగ గాని పరోక్షముగ గాని చేయబడిన ఏవేని వ్యయముల చెల్లింపు; లేక

(బి) ఎవరేని అట్టి అభ్యర్థిని లేక భావి అభ్యర్థిని సమర్థించుటకై ఏదేని సమావేశమును జరుపుట లేక ఏదేని సాహిత్యమును లేక పత్రములను పంపిణీ చేయుట; లేక

(సి) సంవిధానము క్రింద ఏర్పాటు చేయబడిన ఏదేని శాసన నిర్మాణ మండలి లేక ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ యొక్క సభ్యుడైనట్టి ఏ వ్యక్తినైనను పోషించుట; లేక

(డి) సంవిధానము క్రింద ఏర్పాటు చేయబడిన ఏదేని శాసన నిర్మాణ మండలి లేక ఏదేని స్థానిక ప్రాధికార సంస్థకు ఓటర్లను రిజిస్టరు చేయుట లేక అభ్యర్థిని ఎంపిక చేయుట; లేక

(ఇ) ఏ విధమైనవైనను రాజకీయ సమావేశములను జరుపుట లేక ఏ రకపువైనను రాజకీయ సాహిత్యమును లేక రాజకీయ పత్రములను పంపిణీ చేయుట.

(2ఎ) జమ్మూ-కాశ్మీరు రాజ్యమునకు దానిని వర్తింపజేయుటలో సంవిధా నము క్రింద ఏర్పాటు చేయబడిన ఏదేని శాసన నిర్మాణ మండలిని గూర్చి ఉప పరిచ్ఛేదము (2)లో గల నిర్దేశములలో ఆ రాజ్య శాసనమండలిని గూర్చిన నిర్దేశములు చేరియున్నట్లుగ అన్వయించబడవలెను.

(3) ఏ సభ్యుడు గాని, ఉపపరిచ్ఛేదం (1) క్రింద ఏర్పరచిన నిధికి అభిదాయము నొసగవలెనని బలవంతము చేయబడరాదు; మరియు సదరు నిధికి అభిదాయము నొసగని సభ్యుడు కార్మిక సంఘము యొక్క ఏదేని మేలును పొందుట నుండి మినహాయింపబడరాదు; లేక (సదరు నిధి యొక్క నియంత్రణ లేక నిర్వహణల విషయంలో తప్ప) సదరు నిధికి అతడు అభిదాయము నొసగుట లేదను కారణముపై కార్మిక సంఘము యొక్క ఇతర సభ్యులతో పోల్చినప్పుడు ప్రత్యక్షముగ గాని పరోక్షముగాని ఏ విషయములోనైనను ఏదేని అశక్తతకు లేక ఏదేని అననుకూలతకు లోనుచేయబడరాదు మరియు సదరు నిధికి అభిదాయ మొసగుటను కార్మిక సంఘములో చేరుటకై ఒక షరతుగ పెట్టబడరాదు.

17. రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క ఏ కార్యనిర్వాహకుడు గాని, సభ్యుడు గాని 15వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచినట్లుగా కార్మిక సంఘము యొక్క ఏదేని అట్టి ఉద్దేశ్యమును పెంపొందించుటకై సభ్యుల మధ్య చేసుకొనబడిన ఏదేని కరారుకు సంబంధించి, ఆ కరారు ఒక అపరాధము చేయుటకై చేసికొనిన కరారు అయిననే తప్ప, భారత శిక్షా స్మృతి యొక్క 120బి పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2) క్రింద శిక్షకు పాత్రుడు కారాడు. వ్యాపార వివాదములలో అపరాధికమైన కుట్ర. 1860 లోని 45.

18. (1) ఏదేని రిజిస్టరైన కార్మిక సంఘముపై లేక దాని యొక్క ఎవరేని కార్యనిర్వాహకునిపై లేక సభ్యునిపై ఏ వ్యాపార వివాదమునకు కార్మిక సంఘము యొక్క సభ్యుడు పక్షకారైయుండునో ఆ వ్యాపార వివాదమును పన్నుటలో లేక దానిని పెంపొందించుటలో చేయబడిన ఏదేని కార్యమునకు సంబంధించి అట్టి కార్యము మరొక వ్యక్తిని ఉద్యోగపు కాంట్రాక్టును భంగము చేయుటకై ప్రేరేపించునదను లేక అది మరొక వ్యక్తి యొక్క వ్యాపారము, వర్తకము లేక ఉద్యోగముతో లేక మరొక వ్యక్తి తన పెట్టుబడిని లేక తన పరిశ్రమను తన ఇష్టానుసారము వినియోగించుకొను హక్కులో జోక్యము కలిగించునదను ఆధారముపై ఏదేని సివిలు న్యాయస్థానములో ఎట్టి దావా లేక ఇతర శాసనిక చర్య నడుపదగియుండరాదు. కొన్ని సందర్భాలలో సివిలు దావా నుండి విముక్తి.

(2) రిజిస్టరైన కార్మిక సంఘము ఏదేని సివిలు న్యాయస్థానములో ఏ దావాలో గాని ఇతర శాసనిక చర్యలో గాని కార్మిక సంఘము యొక్క ఏజెంటుచే వ్యాపార వివాదమును పన్నుటలో లేక దానిని ముందుకు కొనసాగించుటలో చేయబడిన ఏదేని అపకృత్యమునకు సంబంధించి, అట్టి వ్యక్తి కార్మిక సంఘముల యొక్క కార్యపాలిక ఇచ్చిన అభివ్యక్త అనుదేశములకు విరుద్ధముగ గాని, దానికి తెలియకుండగాని వ్యవహరించినట్లు రుజువైనయెడల, బాధ్యతకు లోనుకారాదు.

19. తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి యున్నప్పటికిని రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క సభ్యుల మధ్యగల కరారు లోని ఏ ఉద్దేశ్యమైనను వ్యాపారమునకు అవరోధముగనున్నదను సంగతి కారణమున మాత్రమే చెల్లనిది కారాదు లేక చెల్లనిదిగ చేయదగినది కారాదు: కరారులను అమలుపరచవలసి యుండుట.

అయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు కార్మిక సంఘము యొక్క సభ్యులెవరైనను ఏ షరతులపై తమ సరకులను విక్రయించవలెనో, వర్తకమును నడుపవలెనో, పనిచేయవలెనో, నియమించవలెనో లేక నియుక్తము చేయబడవలెనో లేక తమ సరకులను విక్రయించరాదో, వర్తకమును నడుపరాదో, పని చేయరాదో, నియమించరాదో లేక నియుక్తము చేయబడరాదో ఆ షరతులకు సంబంధించి ఏదేని కరారు భంగమైనందులకు నష్టపరిహారమును ఇప్పించు లేక వాటిని వసూలు చేయు

అభివ్యక్త ప్రయోజనము కొరకై తేబడిన ఏదేని శాసనిక చర్యను ఏ సివిలు న్యాయ స్థానమైనను గ్రహించుటకై వీలు కల్పించరాదు.

కార్మిక సంఘము యొక్క పుస్తకాలను తనిఖీ చేయు హక్కు.

20. రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క లెక్కల పుస్తకాలను మరియు దాని సభ్యుల జాబితాను కార్మిక సంఘ కార్యనిర్వాహకునిచే గాని సభ్యునిచేగాని కార్మిక సంఘము నియమావళిలో నిబంధింపబడినట్టి వేళలలో తనిఖీ చేయబడుటకై అందుబాటులో ఉంచవలెను.

కార్మిక సంఘముల సభ్యత్వానికి మైనర్ల హక్కులు.

21. పదునైదు సంవత్సరముల వయస్సు నిండిన ఏ వ్యక్తియైనను, కార్మిక సంఘము యొక్క తద్విరుద్ధమైన ఏవేని నియమాలకు లోబడి, రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క సభ్యుడుగ ఉండవచ్చును మరియు పైన చెప్పబడిన వాటికి లోబడి, సభ్యునికిగల అన్ని హక్కులను అనుభవించవచ్చును మరియు నియమావళి క్రింద నిష్పాదించవలసిన అన్ని పత్రములను నిష్పాదించవచ్చును లేక ఈయవలసిన అన్ని వెల్లు చీటీలను ఈయవచ్చును.

కార్మిక సంఘాల కార్యనిర్వాహకుల నిరర్హతలు.

21ఎ. (1) ఎవరేని వ్యక్తి రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క కార్యపాలిక యొక్క సభ్యుడుగా లేక దాని ఎవరేని ఇతర కార్యనిర్వాహకుడుగ ఎన్నుకొనబడుటకు మరియు ఉండుటకు ఈ క్రింది కారణములనుబట్టి నిరర్హుడగును:-

(i) అతనికి పదునెనిమిది సంవత్సరాల వయస్సు నిండనిచో;

(ii) నైతిక అధ:పతనముతో కూడియున్న ఏదేని అపరాధమునకు భారత దేశములోని న్యాయస్థానముచే అతడు దోషస్థాపన చేయబడి, కారావాసమునకు దండనోత్తరువేయబడియుండినచో, అతడు విడుదలై ఐదు సంవత్సరములు గడిచియున్ననే తప్ప,

(2) భారత కార్మిక సంఘాల (సవరణ) చట్టము, 1964 ప్రారంభమునకు పూర్వము, నైతిక అధ:పతనముతో కూడియున్న ఏదేని అపరాధమునకు దోషస్థాపన చేయబడి, కారావాసమునకు దండనోత్తరు వేయబడియుండి రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క ఎవరేని కార్యపాలిక సభ్యుడుగాని ఇతర కార్యనిర్వాహకుడు గాని అట్టి ప్రారంభపు తేదీన, ఆ తేదీకి పూర్వము అతడు విడుదలై ఐదు సంవత్సరములు గడచియుండిననే తప్ప అట్టి సభ్యునిగ లేక కార్యనిర్వాహకుడుగ ఉండుట మానుకొనవలెను.

(3) జమ్మూ-కాశ్మీరు రాజ్యమునకు దానిని వర్తింపజేయుటలో, భారత కార్మిక సంఘాల (సవరణ) చట్టము, 1964 యొక్క ప్రారంభమును గూర్చి ఉపపరిచ్ఛేదము (2)లో గల నిర్దేశము, సదరు రాజ్యములో ఈ చట్ట ప్రారంభమును గూర్చిన నిర్దేశమైనట్లుగ అన్వయింపబడవలెను.

కార్యనిర్వాహకుల అనుపాతము పరిశ్రమకు సంబంధించి యుండవలసి యుండుట.

22. రిజిస్టరైన ప్రతియొక కార్మిక సంఘము యొక్క మొత్తం కార్యనిర్వాహకులలో సగము కన్న తక్కువకాని సభ్యులు ఏ పరిశ్రమతో కార్మిక సంఘము సంబంధము కలిగియున్నదో ఆ పరిశ్రమలో వాస్తవముగ పనిచేయుచున్న లేక నియుక్తులైనవారై యుండవలెను:

అయితే, సముచిత ప్రభుత్వము ప్రత్యేక లేక సాధారణ ఉత్తరువు ద్వారా ఈ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు, ఉత్తరువులో నిర్దిష్టపరచిన ఏదేని కార్మిక సంఘమునకు గాని, కార్మిక సంఘాల వర్గమునకు గాని వర్తించవని ప్రఖ్యానించ వచ్చును.

23. రిజిస్టర్సైన ఏదేని కార్మిక సంఘము, దాని మొత్తం సభ్యుల సంఖ్యలో మూడింట రెండు వంతులకు తక్కువ కాని సభ్యుల సమ్మతితోను మరియు 25వ పరిచ్ఛేదం యొక్క నిబంధనలకు లోబడియు దాని పేరును మార్చవచ్చును. పేరు మార్పు.

24. ఏవేని రెండు లేక అంతకెక్కువ రిజిస్టర్సైన కార్మిక సంఘాలు, విఘటితమైగాని, విఘటితము కాకుండ గాని లేక సదరు కార్మిక సంఘాలలో దేని యొక్కయైనను లేక వేటి యొక్కయైనను నిధుల విభజనతో గాని, విభజించకుండ గాని, కలసి ఒకే కార్మిక సంఘముగా విలీనము కావచ్చును, అయితే అట్టి ప్రతియొక కార్మిక సంఘము యొక్క ఏ సభ్యులు ఓటు వేయుటకు హక్కు కలిగి యున్నారో ఆ సభ్యులలో కనీసము సగము మంది సభ్యుల ఓట్లను రికార్డు చేయవలెను మరియు రికార్డు చేయబడిన ఓట్లలో కనీసము అరువది శాతం ఆ ప్రతిపాదనకు అనుకూలముగ నుండవలెను. కార్మిక సంఘాల విలీనము.

25. (1) పేరు మార్పు సందర్భములో పేరు మార్చుచున్న కార్మిక సంఘము కార్యదర్శిచే మరియు దాని ఏడుగురు సభ్యులచే మరియు విలీనము చేయు సందర్భములో కార్మిక సంఘము పక్షకారులైనట్టి ఒక్కొక్క మరియు ప్రతియొక కార్మిక సంఘము యొక్క కార్యదర్శిచే మరియు దాని ఏడుగురు సభ్యులచే ప్రతి పేరు మార్పును గూర్చియు ప్రతి విలీనము గూర్చియు సంతకము చేయబడిన లిఖిత పూర్వక నోటీసును రిజిస్ట్రారుకు మరియు విలీనము చేయబడిన కార్మిక సంఘము యొక్క ప్రధాన కార్యాలయము వేరొక రాజ్యములోనున్నచో, ఆ రాజ్యము యొక్క రిజిస్ట్రారుకు పంపవలెను. పేరు మార్పును లేక విలీనమును గూర్చిన నోటీసు.

(2) ప్రతిపాదించిన పేరుతో నెలకొనియున్న ఏదైన ఇతర కార్మిక సంఘము రిజిస్టరు చేయబడియున్నచో లేక ప్రజలు గాని ఆ కార్మిక సంఘాల సభ్యులు గాని మోసపోవునంతగా ఆ పేరు పోలియున్నదని, రిజిస్ట్రారు అభిప్రాయపడినచో, రిజిస్ట్రారు మార్చిన పేరును రిజిస్టరు చేయుటకు నిరాకరించవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (2)లో నిబంధింపబడినట్లు తప్ప, పేరు మార్పు విషయములో ఈ చట్టపు నిబంధనలు పాటించబడినవని రిజిస్ట్రారు తృప్తిచెందినచో, 8వ పరిచ్ఛేదంలో నిర్దేశించిన రిజిస్టరులో, మార్చిన పేరును రిజిస్టరు చేయవలెను మరియు మార్చిన పేరు అట్లు రిజిస్టరు చేసిన తేదీ నుండి ప్రభావము కలిగి యుండును.

(4) విలీనము చేయబడిన కార్మిక సంఘము యొక్క ప్రధాన కార్యాలయము ఉన్న రాజ్యము యొక్క రిజిస్ట్రారు, విలీనమునకు సంబంధించి ఈ చట్టపు నిబంధనలు పాటించబడినవని మరియు తద్వారా ఏర్పడిన కార్మిక సంఘము, 6వ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రరు చేయుటకు హక్కు కలిగియున్నదని తృప్తిచెందినచో, 8వ పరిచ్ఛేదంలో నిబంధించిన రీతిలో కార్మిక సంఘమును రిజిస్టరు చేయవలెను మరియు అట్లు రిజిస్టరు చేసిన తేదీ నుండి ఆ విలీనము ప్రభావము కలిగి యుండును.

పేరు మార్పు మరియు విలీనము యొక్క ప్రభావము.

26. రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క పేరులోని మార్పు, కార్మిక సంఘము యొక్క ఏవేని హక్కులకు లేదా బాధ్యతలకు భంగము కలిగించరాదు లేక కార్మిక సంఘముచే లేక దానిపై వేయబడిన ఏదేని శాసనిక చర్యను లోపయుక్తమొనర్చరాదు మరియు ఆ కార్మిక సంఘము యొక్క మొదటి పేరుమీద దానిచే లేక దానిపై కొనసాగింపబడియుండెడి లేక ప్రారంభించబడియుండెడి ఏదేని శాసనిక చర్యను దాని క్రొత్త పేరుతో ఆ కార్మిక సంఘముచే లేక దానిపై కొనసాగించబడవచ్చును లేక ప్రారంభించబడవచ్చును.

(2) రిజిష్టరైన రెండు లేక అంతకు ఎక్కువ కార్మిక సంఘాల విలీనము ఏదేని అట్టి కార్మిక సంఘాల ఏ హక్కుకైనను లేక వాటిలో ఏదేని కార్మిక సంఘపు ఋణదాత యొక్క ఏ హక్కుకైనను భంగము కలిగించదు.

విఘటన.

27. (1) రిజిస్టరైన కార్మిక సంఘము విఘటన చేయబడినపుడు అట్టి విఘటనను గూర్చి కార్మిక సంఘము యొక్క ఏడుగురు సభ్యులచే మరియు కార్యదర్శిచే సంతకము చేయబడిన నోటీసు, విఘటన జరిగిన పదునాలుగు దినముల లోపల, రిజిస్ట్రారుకు పంపవలెను మరియు ఆ విఘటన కార్మిక సంఘము యొక్క నియమావళి ననుసరించి అమలు జరుపబడినదని రిజిస్ట్రారు తృప్తిచెందినయెడల, అతడు రిజిస్టరు చేయవలెను మరియు ఆ విఘటన, అట్లు రిజిస్టరు చేసిన తేదీ నుండి ప్రభావము కలిగియుండును.

(2) రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క విఘటన రిజిస్టరు చేయబడిన యెడల మరియు విఘటన జరిగిన మీదట కార్మిక సంఘము యొక్క నిధుల విభజనను గురించి కార్మిక సంఘము యొక్క నియమావళిలో నిబంధనలు లేనపుడు, రిజిస్ట్రారు ఆ నిధులను విహితరీతిలో సభ్యుల మధ్య పంచవలెను.

వివరణలు.

28. (1) విహితపరచబడునట్టి తేదీన గాని అంతకుపూర్వము గాని, అట్లు విహితపరచినట్టి తేదీకి పూర్వము డిసెంబరు, 31వ దినముతో అంతమగు సంవత్సరములో, రిజిస్టరైన ప్రతియొక కార్మిక సంఘము యొక్క ఆదాయ, వ్యయము లన్నిటి యొక్కయు, డిసెంబరు 31వ దినమున నెలకొనియున్నట్టి కార్మిక సంఘము యొక్క ఆస్తులు మరియు దాయిత్వముల యొక్కయు విహితరీతిలో ఆడిటు చేయబడిన సాధారణ వివరణిని ప్రతి సంవత్సరము రిజిస్ట్రారుకు పంపవలెను. ఆ వివరణిని విహిత ప్రరూపములో తయారు చేయవలెను మరియు అది అట్టి వివరము లను కలిగియుండవలెను.

(2) సాధారణ వివరణితోపాటు, ఆ సాధారణ వివరణి సంబంధించి యుండునట్టి సంవత్సరములో కార్మిక సంఘము చేసిన కార్యనిర్వాహకులలో చేసిన మార్పులన్నింటిని చూపు ఒక వివరణిని రిజిస్ట్రారుకు పంపవలెను. దానితోపాటు, దానిని పంపు తేదీ వరకు సరిదిద్దబడిన కార్మిక సంఘము యొక్క నియమావళి ప్రతి నొకదానిని కూడ రిజిస్ట్రారుకు పంపవలెను.

(3) రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క నియమావళిలో జరిగిన ప్రతియొక మార్పు యొక్క ప్రతిని, మార్పు చేయబడిన పదునైదు దినములలోపల రిజిస్ట్రారుకు పంపవలెను.

(4) ఉపపరిచ్ఛేదములు (1), (2) మరియు (3)లలో నిర్దేశించబడిన దస్తావేజులను పరీక్షించు నిమిత్తము రిజిస్ట్రారు గాని సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా రిజిస్ట్రారుచే ప్రాధికారము పొందిన ఎవరేని అధికారిగాని యుక్తమైన అన్ని వేళలందు కార్మిక సంఘమునకు సంబంధించి అది రిజిస్టరైన కార్యాలయములో రిజిస్ట్రీకరణ ధృవపత్రమును, లెక్కల పుస్తకములను, రిజిస్టర్లను మరియు ఇతర దస్తావేజులను తనిఖీ చేయవచ్చును లేక ఆ విషయమున తాను నిర్దిష్టపరచునట్టి స్థలములో వాటిని తెచ్చి చూపుమని కోరవచ్చును. కాని అట్టి స్థలమేదియు కార్మిక సంఘము రిజిస్టరైన కార్యాలయము నుండి పదిమైళ్ల కన్న ఎక్కువ దూరంలో ఉండరాదు.

## అధ్యాయము - 4

## వినియమములు

29. (1) సముచిత ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చుటకై వినియమములను చేయవచ్చును. వినియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించియు, పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండ, అట్టి వినియమములు ఈ క్రింది విషయములన్నింటి కొరకైనను లేక వాటిలో వేటి కొరకైనను నిబంధనలు చేయవచ్చును, అనేవనగా:-

(ఎ) కార్మిక సంఘములు మరియు కార్మిక సంఘముల నియమావళి రిజిస్టరు చేయబడవలసిన రీతి మరియు రిజిస్ట్రీకరణ జరిగినమీదట చెల్లింపదగిన ఫీజు;

(బి) ఏదేని రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క ప్రధాన కార్యాలయము ఒక రాజ్యము నుండి మరొక రాజ్యమునకు మార్చబడిన సందర్భంలో రిజిస్ట్రీ యొక్క అంతరణ;

(సి) రిజిస్టరైన కార్మిక సంఘములు లేక ఏదేని అట్టి సంఘాల వర్గము యొక్క లెక్కలను ఆడిటు చేయవలసిన రీతి మరియు వాటిని ఆడిటు చేయవలసినట్టి వ్యక్తుల అర్హతలు;

(డి) రిజిస్ట్రారు ఉంచవలసిన దస్తావేజులు తనిఖీ చేయుటకై ఏ షరతులకు లోబడి అనుమతించబడవలెనో ఆ షరతులు మరియు అట్టి తనిఖీలకు సంబంధించి విధించబడవలసిన ఫీజు; మరియు

(ఇ) విహితపరచబడునట్టి లేక విహితపరచవలసినట్టి ఏదేని విషయము.

30. (1) వినియమములను చేయుటకై 29వ పరిచ్ఛేదము ద్వారా ప్రదత్తమైన అధికారము, పూర్వ ప్రచురణకు పిమ్మట వినియమములను చేయవలెనను షరతుకు లోబడియుండును. వినియమముల ప్రచురణ.

(2) సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 23వ పరిచ్ఛేదపు ఖండము (3) ననుసరించి నిర్దిష్టపరచబడవలసిన తేదీ, ఏ తేదీ తరువాత తయారు చేయవలెనని ప్రతిపాదించిన వినియమముల ముసాయిదాను పర్యాలోచించవలెనో, 1897 లోని 10.

ఆ తేదీ ప్రతిపాదిత వినియమముల ముసాయిదా సర్వసాధారణ సమాచారము కొరకై ప్రచురించినట్టి తేదీ నుండి మూడు మాసముల కన్న తక్కువ ఉండరాదు.

(3) అట్లు చేయబడిన వినియమములను రాజపత్రములో ప్రచురించవలెను, మరియు అట్లు ప్రచురించిన మీదట ఈ చట్టములో అనుశాసనము చేయబడియుండిన ఎట్లో అట్లు ప్రభావము కలిగియుండవలెను.

## అధ్యాయము - 5

## శాస్తులు మరియు ప్రక్రియ

వివరణలను సమర్పించుటలో వైఫల్యము.

31. (1) రిజిస్టరైన ఏదేని కార్మిక సంఘము ఈ చట్టము యొక్క ఏదేని నిబంధన ద్వారా లేక దాని క్రింద అపేక్షితమైన ఏదేని నోటీసు నిచ్చుటలో లేక ఏదేని వివరణిని లేక ఇతర దస్తావేజును పంపించుటలో వ్యతిక్రమము చేసినచో, దానిని ఇచ్చుటకు లేక పంపించుటకు కార్మిక సంఘము యొక్క నియమావళి ద్వారా బద్ధుడైన ప్రతియొక కార్యనిర్వాహకుడు గాని, ఇతర వ్యక్తి గాని లేక అట్టి కార్యనిర్వాహకుడు గాని వ్యక్తి గాని ఎవరును లేనియెడల, కార్మిక సంఘము యొక్క కార్యపాలిక యొక్క ప్రతి సభ్యుడు అయిదు రూపాయల దాకా ఉండగల జుర్మానాతోను, వ్యతిక్రమము కొనసాగుచుండు సందర్భములో మొదటి వారము తరువాత, వ్యతిక్రమము కొనసాగునంత కాలము, ప్రతి వారమునకు అయిదు రూపాయల దాకా ఉండగల అదనపు జుర్మానాతోను శిక్షింపబడవలెను:

అయితే, మొత్తము జుర్మానా ఏబది రూపాయలకు మించరాదు.

(2) 28వ పరిచ్ఛేదము ద్వారా అపేక్షితమైన సాధారణ వివరణిలో లేక ఆ పరిచ్ఛేదము క్రింద రిజిస్ట్రారుకు పంపిన నియమముల యొక్క లేక నియమావళి లోని మార్పుల యొక్క ఏదేని ప్రతిలో ఏదేని తప్పుడు నమోదును లేక దానిలో ఏదేని లోపమును బుద్ధిపూర్వకముగ చేసిన లేక చేయించిన ఎవరేని వ్యక్తి అయిదు వందల రూపాయల దాకా ఉండగల జుర్మానాతో శిక్షింపబడవలెను.

కార్మిక సంఘాలను గురించి తప్పుడు సమాచారమును అందజేయుట.

32. రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క ఎవరేని సభ్యుని లేక అట్టి కార్మిక సంఘములో సభ్యుడగుటకు ఉద్దేశించిన లేక దరఖాస్తు పెట్టుకొనిన ఎవరేని వ్యక్తిని మోసగించవలెనను ఉద్దేశముతో కార్మిక సంఘము యొక్క నియమావళి లేక దానిలోని ఏవేని మార్పుల యొక్క నకలు అని తాత్పర్యితమగు ఏదేని దస్తావేజును తత్సమయమున అమలునందున్నట్టి నియమావళి యొక్క లేక మార్పుల యొక్క సరియైన నకలుకాదని తనకు తెలిసియు లేక విశ్వసించుటకు కారణముండియు ఇచ్చినట్టి ఎవరేని వ్యక్తి లేక అటువంటి ఉద్దేశముతో మరొక వ్యక్తికి రిజిస్టరు చేయబడని కార్మిక సంఘము యొక్క ఏదేని నియమావళి ప్రతిని అట్టి నియమావళి రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క నియమావళి అను మిషపై ఇచ్చినట్టి ఎవరేని వ్యక్తి రెండు వందల రూపాయల దాకా ఉండగల జుర్మానాతో శిక్షింపబడవలెను.

33. (1) ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు లేక మొదటి తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానము కంటె క్రింది న్యాయస్థాన మేదియు ఈ చట్టము క్రింది ఏ అపరాధము నైనను విచారణ చేయరాదు.

అపరాధముల సంజ్ఞానము.

(2) ఏ న్యాయస్థానము గాని ఈ చట్టము క్రింది ఏ అపరాధమునైనను, దానిని గూర్చిన ఫిర్యాదు రిజిస్ట్రారు చేసిననే తప్ప లేక అతని పూర్వ మంజూరీతో చేయబడిన ఫిర్యాదుపై తప్ప లేక 32వ పరిచ్ఛేదము క్రింది అపరాధము విషయములో, దానిని గూర్చిన ఫిర్యాదు దాని నకలు ఇవ్వబడినట్టి వ్యక్తిచే అపరాధము ఏ తేదీన చేయబడినట్లు చెప్పబడినదో ఆ తేదీ నుండి ఆరు మాసముల లోపల చేయబడిననే తప్ప సంజ్ఞానము చేయరాదు.